
రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనుగొండ సతీష్ సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్మిరెడ్డి సెల్ : 9059188532


# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ ఆదివారం 22 -06-2025 సంపుటి : 01 సంచిక :193 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు : 08 వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

## రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తాం

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక

**సంగారెడ్డి,జూన్21(ఆకాంక్ష ):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం

మిగతాది 2 లో...

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

## నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు

## దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్

**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష ):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ



ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా

మిగతాది 2 లో...

# 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష ):** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన

మిగతాది 2 లో...

# బీఆర్ఎస్ నేతలపై పగతోనే కేసులు : హరీశ్‌రావు



**సంగారెడ్డి జిల్లా,జూన్21(ఆకాంక్ష ):** ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పందించారు. కౌశిక్‌రెడ్డిపై పగతో దొంగ కేసు పెట్టి శనివారం చూసి అరెస్టు చేశారని మండిపడ్డారు. శనివారం, ఆదివారం అరెస్టు చేయొద్దని తెలంగాణ

మిగతాది 2 లో...

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

## విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు

## ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ



**విశాఖపట్టణం,జూన్21(ఆకాంక్ష ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్టాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు:పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి

- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష ):** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిర వ్యాపారానికి



హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను

మిగతాది 2 లో...

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష ):** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు.




మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో

మిగతాది 2 లో...

# సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్

## వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతులు అప్పగింత

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష ):** వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్ట్‌ని నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రామగుండం-1




ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

మిగతాది 2 లో...

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్

చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.


## హంతకి సోనమ్‌కు 13 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

### షిల్లాంగ్‌లోని జిల్లా షెషన్స్ కోర్టు ఆదేశం

**షిల్లాంగ్,జూన్21(ఆకాంక్ష):** హనీమూన్‌కు వెళ్లి హత్యకు గురైన రాజా రఘువంశీ కేసులో ఆయన భార్య, కీలక నిందితురాలు సోనమ్ కి షిల్లాంగ్‌లోని జిల్లా షెషన్స్ కోర్టు 13 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి ఆదేశించింది. ఆమెతో పాటు ఆమె బాయ్‌ఫ్రెండ్, మరో నిందితుడు రాజ్ కుష్వాహకు సైతం జ్యుడిషయల్ కస్టడీ విధించింది. హనీమూన్ ట్రిప్‌లో హత్యకు గురైన రాజ రఘువంశీ కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ హత్యతో ప్రమేయం ఉన్న సోనమ్, కుష్వాహ, మరో ముగ్గురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కాగా, సోనమ్, రాజా కుష్వాహలను జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తుషార్ చందా ఆదేశించారు. జ్యుడిషియల్ కస్టడీకి ఇవ్వాలని ఇన్వెస్టిగేటింగ్ అధికారి కోరగా, నిందితుల కస్టడీని పోలీసులు కోరలేదు. కాగా, ఎనిమిది రోజుల కస్టడీలో పోలీసు ఇన్వెస్టిగేటర్స్‌ను సోనమ్ తప్పుదారి పట్టించారని రాజా రఘువంశీ పెద్ద సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆరోపించారు. కుట్ర పథకాన్ని పూర్తి స్థాయిలో వెలికి తీసేందుకు, నిందితులను మరింత లోతుగా ప్రశ్నించేందుకు పోలీసు రిమాండ్‌ను పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. కీలక సమాచారాన్ని సోనమ్ దాచిపెట్టిందని, మరింత సమగ్ర విచారణ కోసం నిందితులను ఇండోర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని అన్నారు. ఈ కుట్రలో సోనమ్ కుటుంబసభ్యులు, సన్నిహితుల ప్రమేయానికి అవకాశం ఉందని, వీరికి నార్కో టెస్టులు జరపాలని కోరారు. ఈ స్థాయిలో హత్యకు ఎ÷-లాన్ చేయడం అంత సులభం కాదని, ఆమెకు సన్నిహితంగా ఉన్న వారిని మరింత లోతుగా విచారించాలని అన్నారు. రాజా రఘువంశీ తల్లి ఉమా రఘువంశీ భావోద్వేగానికి గురయ్యారు. తన కొడుకును ఎందుకు చంపిందో సోనమ్ వివరణ ఇవ్వాలని, నిజం ఆమె నోట వెంట వినేంతవరకూ తనకు శాంతి లేదని అన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా విచారణ జరపాలని దర్యాప్తు అధికారులను కోరారు. మే 11న వివాహం చేసుకున్న రాజా, సోనమ్ దంపతులు మే 20న హనీమూన్ ట్రిప్ కోసం మేఘాలయ వెళ్లారు. మే 23 నుంచి రాజా కనిపించకుండా పోయాడు. అయితే పదిరోజుల తర్వాత జూన్ 2న అతని మృతదేహం ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో కనిపించడం సంచలనమైంది. సోనమ్ తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి కిరాయి గూండాలతో ఈ హత్య చేయించినట్టు పోలీసు విచారణలో తేలింది.

## ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం

### ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు



**టెహ్రాన్,జూన్21(ఆకాంక్ష):** ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించా ల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఇరాన్ ప్రతిఘటిస్తోంది. ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి.


# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

**హైదరాబాద్,జూన్21(ఆకాంక్ష):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయు తంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను.

# బీఆర్ఎస్ నేతలపై పగతోనే కేసులు : హరీశ్‌రావు

హైకోర్టు ఎన్నిసార్లు చెప్పినా లెక్కజేయకుండా కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేశారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఫార్ములా వన్ రేస్‌ని రాష్ట్రానికి తెచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌ని కూడా రేవంత్ ప్రభుత్వం సతాయించిందని హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో కేడీలు, బేడీల రాజ్యం నడుస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అంటే రేవంత్‌కి భయం... నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకొని భయపడుతున్నారని విమర్శించారు. సీఎం కుర్చీకి ఉన్నా విలువను కూడా రేవంత్‌రెడ్డి తీస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం జిన్నారంలో పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హరీష్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మానిక్‌రావు , ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి. రైతు అయితే చాలు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రేవంత్‌రెడ్డి ఓఆర్ఆర్ లోపల ఉన్నా రెండు లక్షల ఎకరాలకు రైతుబంధు ఇవ్వట్లేదు. సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల రైతులపై రేవంత్‌రెడ్డి పగ పెంచుకున్నారు.. వారికి ఎందుకు రైతుబంధు ఇవ్వట్లేదు. సాగులో ఉన్న భూములకు రైతుబంధు ఎందుకు ఇవ్వరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో లక్ష మందికి పెన్షన్లు తొలగించారు. అన్ని ఎగ్గొడుతున్నందుకే ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటాం. కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు. ఒక్కో రైతుకు రేవంత్‌రెడ్డి రూ. 12 వేల రైతు భరోసా బాకీ పడ్డారు. ఓట్ల కోసం ఇప్పుడు రైతు భరోసా వేశారు. ఇంకా సగం మందికి రుణమాఫీ కాలేదు. రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పి.. రూ.15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రూ. 2 లక్షల్లోపు అందరికీ మాఫీ కాలేదు. రైతు బీమా ప్రీమియం ఆరు నెలలుగా కట్టకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబాలకు బీమా డబ్బులు రావడం లేదు. దేవుళ్లపై ఒట్టు వేసి మాట తప్పారు. కేసీఆర్ ఇచ్చిన పథకాల్లో కోతలు పెట్టడం తప్పా కొత్త పథకం ఒక్కటైనా తెచ్చారా. లగచర్ల, పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసిన చరిత్ర రేవంత్‌రెడ్డిది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలైంది. రైతుబంధు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధిస్తాం. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో ఏ రైతును, స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతారు. తెలంగాణలో అందాల పోటీలు పెడితే ఏం జరిగిందో అందరికీ తెలుసు' అని హరీష్‌రావు పేర్కొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్



దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్‌కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ తరహా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తోందన్న నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ ఎ÷-లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్, ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డీపీఆర్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఎ÷-లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డీపీఆర్‌లో పొందుపరచనున్నారు. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోకి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడంతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా చేయడాన్ని పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ అని పిలుస్తారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటంతో సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్ట్‌ని ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.3000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ఎ÷-లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్‌తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎండీ. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఎ÷-లానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభాని, జనరల్ మేనేజర్ సీపీపీ ఏ.మనోహర్, జనరల్ మేనేజర్ ÷నాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు .

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు



నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.



## పిజెఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం



**ఆకాంక్ష:** చందానగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మనించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు. మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.





## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో యోగా అవగాహన సదస్సు..



**శేరిలింగంపల్లి జూన్ 21 విజయప్రభ:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొండాపూర్ బి బ్లాక్ లో గల శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా ఆధ్వర్యంలో ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీ.వీ సింధు యోగా శిక్షకులు రాజు సమక్షంలో విద్యార్థి,విద్యార్థినులకు యోగా యొక్క ప్రాధాన్యతను , ఆరోగ్యంవంతంగా ఉండడానికి ప్రతి రోజూ యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే పిల్లల చేత యోగాసనాలు వేయించి వాటి వల్ల కలిగే మానవాళి కి కలిగే లాభాలను సవివరంగా తెలియజేశారు. స్కూలు యాజమాన్యం యోగా శిక్షకుడు రాజు ను సత్కరించి ధన్యవాదములు తెలిపారు.




## యోగా మన పురాతన వారసత్వ సంపద

- ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే కార్యం యోగాను పాటిద్దాం
- యువతను, విద్యార్థులకు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపు...




**ఇబ్రహీంపట్నం(ఆకాంక్ష న్యూస్) :** యోగా మన పురాతన వారసత్వ సంపద అని, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే కార్యం యోగాను పాటిద్దాం అని బువనగిరి మాజీ పార్లమెంట్ సబ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపు నిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కంజల్ మున్సిపాలిటీలోని శాంతినికేతన్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యువతను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరక మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిస్తు ప్రపంచానికి మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని చాటుదామన్నారు. యోగత్ ఆరోగ్యం భవతి"లియోగా అనేది మనసు, శరీరం మరియు ఆత్మను సమతుల్యం చేసే దివ్య సాధనం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు "సమత్వం యోగ ఉచ్యతే" (2.48) అని, సమతుల్యతే యోగమని ఉపదేశించారు. కర్మ యోగ, జ్ఞాన యోగ, భక్తి యోగ, ధ్యాన యోగల ద్వారా జీవితంలో శాంతి, స్థిరత్వం మరియు ఆరోగ్యాన్ని సాధించవచ్చని గీత సూచిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఆరోగ్యం, మానసిక ఏకాగ్రత మరియు ఉన్నత లక్ష్యాల సాధన కోసం యోగాన్ని అలవరచుకోవాలని కోరాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతర కృషి ఫలితంగా యోగా ఈ రోజు ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారి, గ్లోబల్ హార్మోనీ మరియు శాంతికి సాధనంగా రూపొందిందన్నారు.

# ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖలలో పనిచేసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది ఔట్సోర్సింగ్/ఉద్యోగులు నేడు ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా జరిపారు. ఈ ధర్నాకు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి. రాజేందర్ అధ్యక్షతను వహించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు 20-25 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేదు. సరిపోను జీతాలు లేవు. పర్మినెంట్ కావడం లేదు. పైగా నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐకార్ పరిశోదన సంస్థలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను పదివేల నుండి 25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీరు 20-25 సంవత్సరాల నుండి పని చేస్తున్నారని వీరిని దశల వారీగా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 2 లక్షల 50వేల ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ వైద్య, విద్య, ఆరోగ్య, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖలలో లక్షలాది ఉద్యోగులు ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. వీరికి జీతాలు సక్రమంగా చెల్లించదంలేదు. 8 నెలలుగా వీరికి జీతాలు చెల్లించలేదు. పైగా అతి తక్కువ జీతాలు ఇస్తున్నారు. వీరికి వెంటనే జీతాలు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో సమాన పనికి సమాన వేతనం చెల్లిందాలని అనేక తీర్పులు వచ్చాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయడం లేదని విమర్శించారు. అలాగే 240 రోజులు రెగ్యులర్ గా పనిచేసిన వారిని పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వేసిన కేసులలో తీర్పులు చెప్పింది. కానీ మన తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ పంజాబ్ రాష్ట్రాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశారని గుర్తు చేసారు. ఈ ధర్నాలో సి. రాజేందర్ రాష్ట్ర బి.సి సంఘం అద్యకులు బి.సి. ఐక్య వేదిక అద్యక్షులు అనంతయ్య, విద్యార్థి సంఘం కన్వీనర్ మోది రాందేవ్, బాలస్వామి, బుపిష్ సాగర్, రాజు నేత ప్రసంగించారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టంపై పార్లమెంట్ లో బిల్లు పెట్టాలి

### ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదుల "రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్....



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం పై, చర్చ కు పార్లమెంట్ లో బిల్లు తక్షణమే పెట్టాలని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులతో గన్ పౌండ్రి సూర్యాలోక్ కాంప్లెక్స్ "రౌండ్ టేబుల్ సమావేశం "జరిగింది ఈ సమావేశంలో, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, తెలంగాణ సిఎం రేవంతరెడ్డికి బహిరంగ లేఖ కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు జై బాబు మాట్లాడుతూ తెలంగాణలో వలసవాద దోపిడీని అడ్డుకునేందుకు స్థానికత నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ విద్య రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధ్యాధిక రంగాల్లో స్థానిక భూమిపుత్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యాచరణతోక్షేత్ర స్థాయికి, కార్యక్రమం, దేశావ్యాప్త ఆందోళనలో బాగంగా తెలంగాణ అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు, సమావేశాలు సదస్సులు, ర్యాలీలు సభలు, జరపాలని రూపకల్పన, సమావేశం ద్వారా రూపొందించామన్నారు తెలంగాణ లో, వలస వాద దోపిడీని అడ్డుకునేందుకు, స్థానికత నిరుద్యోగ ఎస్సి,ఎస్టి,ఓబిసి,యువత కు ప్రైవేట్ రంగాల్లో, విద్య ఉద్యోగ, ఉపాధి ఆర్థిక రంగాల్లో 371ఆర్టికల్ ద్వారా రాష్ట్రాలకు అవకాశల్లో రక్షణలు కల్పించే అవకాశం ఉన్నందున,స్థానిక భూమి పుత్రులకు, జార?ండ్,హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ప్రెయివేట్ రంగంలో స్థానికులకు 75%రిజర్వేషన్ లు కల్పించాయని అదే వరుసలో తెలంగాణ, యుపి, బీహార్ రాష్ట్రాలు ఉన్నాయని అన్నారు, తెలంగాణాలో ఎన్నికల ముందు ప్రై వేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తెస్తామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని వక్తలు మాట్లాడారు, అలానే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ రంగాన్ని బ్యాలన్స్ చేసి, పార్లమెంట్ నుండి చట్టం వచ్చేలా కాంగ్రెస్, బీజేపీ ఎంపీలతో మాట్లాడి పౌర సమాజ పక్షంగా బిల్లు పై పోరడాలని, తెలంగాణ ఆస్థిత్వాన్ని తెలంగాణ విద్యార్థి, యువత మూడింట రెండువంతులమంది, ప్రైవేట్ రిజర్వేషన్ చట్టం కోరుకొంటున్నారన్నారు. .హర్యానా కోర్టు స్వేచ్ఛ సమానత్వలకు విగాతం కల్పిస్తుందని హర్యానా రాష్ట్రం కల్పించిన ప్రైవేట్ రిజర్వేషన్ చట్టం నిలుపుదల చేసిందని ఎలాంటి రాజ్యాంగ ఉల్లంగణలు లేకుండా చట్ట పరమైన చర్యలుతో పార్లమెంట్ నుండిప్రై వేట్ రిజర్వేషన్ బిల్లు సాధించే బాధ్యత సిఎం తీసుకో వాలని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో సుప్రీం కోర్టు 25%రిజర్వేషన్ కల్పించాలని ఇచ్చిన తీర్పు ఈ ఏడాది నుండే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐపిసి పార్టీ అధ్యక్షులు కేబీ శ్రీధర్ , చిత్ర ,అంజలి దేవి, సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

# స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ

### లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో కేటీఆర్

**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు.



### టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో..

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

### శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది..

కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు.

### వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం..

వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు.



# వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్యా

## నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నోముల గ్రామంలో దారుణ ఘటన...



**నల్లగొండఆకాంక్ష న్యూస్)** నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నోముల గ్రామంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య చోటుచేసుకుంది. నర్సింగ్ జానయ్య (34) అనే వ్యక్తిని కొందరు గ్రామస్థులు చెట్టుకు కట్టేసి అతి కిరాతకంగా కొట్టిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే%ా%నోముల గ్రామానికి చెందిన జానయ్య గ్రామంలో కొంతకాలంగా ఓ వివాహితతో సంబంధం కొనసాగిస్తున్నట్లు స్థానికంగా ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం ఆ మహిళ కుటుంబసభ్యులకు తెలిసినట్లు సమాచారం. దీంతో శుక్రవారం రాత్రి కొంతమంది వ్యక్తులు జానయ్యను బలవంతంగా ఓ చెట్టుకు కట్టేసి విచక్షణా రహితంగా ఇనుపరాడ్లతో, కర్రలతో కొట్టారు. తీవ్రంగా గాయాలపాలైన జానయ్యను స్థానికులు వెంటనే నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే మార్గమధ్యంలోనే అతడు మృతి చెందాడు.

### సూచనలు చెబుతున్న పోలీసులు...

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా ఇది వివాహేతర సంబంధం వల్లే జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు పాల్పడిన నిందితుల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని నకిరేకల్ పోలీసులు తెలిపారు. పూర్తి స్థాయి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు. గ్రామంలో భయాందోళన ఈ ఘటన గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పోలీసు స్టేషన్ వద్దకు చేరుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అప్రమత్తమై గ్రామంలో బందోబస్తును పటిష్టం చేశారు.

# తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి

- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కంప్యూటర్ ఆపరేటర్...
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్‌లో ఘటన...



**భద్రాద్రి కొత్తగూడెం (ఆకాంక్ష న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి కల్లోలం సృష్టించింది. ఓ ఫిర్యాదుతో స్పందించిన తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) అధికారులు, ఆ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చిట్టెంశెట్టి నవక్రాంత్‌ను లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం, ఓ ఫిర్యాదుదారు తన బంధువుకు సంబంధించి కొత్త రేషన్ కార్డు పొందేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో, అవసరమైన దరఖాస్తును ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేసి సంబంధిత అధికారుల వద్దకు పంపించాల్సింది. అయితే, ఈ సర్వీసు కోసం నవక్రాంత్ రూ.2,500/- లంచాన్ని డిజిటల్ పద్ధతిలో డిమాండ్ చేశాడు. ఫిర్యాదుదారు %ూజదీ% అధికారులను సంప్రదించగా, వారు ముందస్తు చర్యగా వల వేయడంతో చిట్టెంశెట్టి నవక్రాంత్ డబ్బులు తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రేషన్ కార్డు అప్లికేషన్లు, ఇతర పౌర సేవలకు సంబంధించి కూడా నవక్రాంత్ తరచూ లంచాలు వసూలు చేస్తున్నాడని నిర్ధారించినట్లు తెలిపారు. ఇతను తరచూ డిజిటల్ చెల్లింపుల రూపంలో డబ్బులు తీసుకునే వ్యూహాన్ని అనుసరిస్తున్నాడని విచారణలో వెల్లడైంది. తెలంగాణ ప్రభుత్వం అవినీతిపై నిష్కార చర్యలు తీసుకుంటున్నదని %ూజదీ% అధికారులు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సేవల కోసం ఎవరు లంచం డిమాండ్ చేస్తే, వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. పౌరులు కింది మాధ్యమాల ద్వారా %ూజదీ%కి సమాచారం అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు చురుగ్గా ముందుకు రావాలని, అవినీతి నిర్మూలనలో భాగస్వామ్యులవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.







# యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య హై స్కూల్

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** అంతర్జాతీయ యోగా దేను పురస్కరించుకొని ఎన్టీపీసీ టౌన్ షిప్‌లోని శ్రీ చైతన్య హై స్కూల్ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన- బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పి.ఈ.టి శృతి, ఇంచార్జ్ శైలజ నేతృత్వంలో విద్యార్థులచే వివిధ యోగాసనాలు ప్రదర్శించబడ్డాయి. యోగాభ్యాసం విధానాన్ని వారు స్పష్టంగా వివరించడమే కాకుండా, విద్యార్థుల్లో ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన పెంచారు. వైస్ ప్రిన్సిపల్ నమ్రత, అకాడమిక్ డీన్ అనిల్ కుమార్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. రోజూ యోగ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, అది మనసును స్థిరపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద ఎత్తున హాజరై యోగా కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. పాఠశాల నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.



# ఆపరేషన్ కగార్ పేరిట సాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలి



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్):** ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని, మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు ప్రారంభించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఈనెల 25న వరంగల్ జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2026 కల్లా మావోయిస్టులను అంతమొందించేందుకు ఆపరేషన్ కగార్ ప్రారంభించిందని, దీనికింద కొనసాగుతున్న యుద్ధం అమాయక ఆదివాసులతో పాటు మావోయిస్టు నాయకులు, కార్యకర్తలపై బూటకపు ఎన్కౌంటర్లను పెంచుతోందని విమర్శించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నో ఎదురుకాల్పులుగా చిత్రీకరించిన ఘటనల్లో అధికంగా ఆదివాసులే మృతి చెందారని పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగ బద్ధమైన ఆదివాసుల హక్కులను కాలరాసి, ప్రకృతి వనరులు, ఖనిజ సంపదలను దేశీయ-విదేశీ కార్పొరేట్లకు అప్పగించాలనే కుట్రకుగాను ఈ ఆపరేషన్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శితో పాటు అనేకమంది కేంద్ర కమిటీ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేశారని అన్నారు. అడవుల నుంచి ఆదివాసులను తరిమేందుకు సాగుతున్న దాడిలో ఇది ఒక భాగమని తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజల హక్కులను అణిచివేసే ఫాసిస్టు విధానాల్లో భాగంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతోందని, దీనిని తక్షణం నిలిపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న వరంగల్‌లో జరగబోయే రాష్ట్ర సదస్సులో ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఐ.రాజేశం, ఎం.దుర్గయ్య, గుండేటి మల్లేశం, బతుకుల రాజన్న, ఎం.కొమరయ్య, ఎస్.ప్రసాద్, బొట్టు రవికుమార్, ఆడెపు శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చిల్లర పంచాయితీలు పెడుతున్నది కేసీఆర్, హరీష్ రావు....



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు నీటి విషయంలో సమస్య పరిష్కారం అవుతుందనే భయంతో ఉన్నారని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎన్ వొసి ఇచ్చాక నీరు వాడుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి చెబితే, హరీష్ రావు తప్పుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆది మీడియాతో మాట్లాడుతూ.. సమస్య పరిష్కారం అయితే మాట్లాడడానికి మరో అంశం ఉండదనే అభద్రత భావంతో ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో చిల్లర పంచాయితీలు పెడుతున్నది మాజీ సిఎం కేసీఆర్, బిఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అని మండిపడ్డారు. గతంలో తెలంగాణకు ద్రోహం చేసింది కెసిఆర్, హరీష్ రావు మాత్రమే అని ఎద్దేవా చేశారు. కెసిఆర్, హరీష్ రావు చర్యల వల్ల తెలంగాణ నష్టపోతుందని, బిఆర్ఎస్ పాలన నుంచే తెలంగాణకు నష్టం జరుగుతోందని చెప్పారు. రైతులను డైవర్ట్ చేయడానికి బనకచర్ల అంశాన్ని ముందుకు తెచ్చారని విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు.

# మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

## ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు



**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసి తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు

# ఏడేళ్ల బాలికపై లైంగిక దాడి చేసిన మైనర్ బాలుడు....

## మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో దారుణ ఘటన...



**జడ్చర్ల(ఆకాంక్ష న్యూస్) :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ శివారులో మానవత్వాన్ని మరిచిపోయేలా ఓ మైనర్ బాలుడు చేసిన అఘాయిత్యంతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. కేవలం ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన స్థానికంగా తీవ్ర ఆవేదనను కలిగిస్తోంది. శనివారం తల్లితో కలిసి కట్టెల కోసం వెళ్ళిన బాలికను, అదే ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలుడు పొదల్లోకి లాక్కెళ్లాడు. అనంతరం బాలిక నోట్లో గుడ్డలు కుక్కి, ఆమెపై లైంగిక దాడికి ఒడిగట్టాడు. ఘటన అనంతరం ఎవరికైనా చెప్పితే చంపేస్తానంటూ బాలికను బెదిరించాడు. అయితే కడుపునొప్పితో బాధపడుతున్న బాలికను ఆమె తల్లి ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యంలో భాగంగా జరిగిన విచారణలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే ఆ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలుడు మైనర్ కావడంతో జువైనెల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనలు మానవ సమాజంలో అసహనానికి, ఆవేదనకు కారణమవుతున్నాయని, పిల్లల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పాలన గాలికి వదిలేసి, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రైతుల నుంచి ప్రజా ప్రతినిధుల వరకు కేసుల పేరుతో అందరినీ వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నడని మండిపడ్డారు. కేసులు, అరెస్టులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవన్నారు. మీ వైఫల్యాలను నిలదీస్తామని, నమ్మించి నయవంచన చేసిన మీ మోస పూరిత వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని స్పష్టం చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వ్యూహ కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు..



**శేరిలింగంపల్లి,ఆకాంక్ష :** ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని,తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు 21/06/2025 శనివారం రోజున ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో అంజమ్మ,మాధవి, దార్గుపల్లి నరేష్,నారాయణ, రమేష్ గౌడ్, నరేష్ సింగ్,అలీం, తాహెర్, బురాన్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా ధ్యానం,ఆత్మ జ్ఞానం సమీక్ష సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంబీసీ చైర్మన్ జెరిపేట్ జైపాల్



**శేరిలింగంపల్లి,ఆకాంక్ష :** శనివారం రోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం దీప్తి శ్రీనగర్ లోని ధర్మపురి క్షేత్రంలో ధ్యానం ఆత్మజ్ఞానం సమీక్ష , సమావేశం క్లాసు కి ముఖ్య అతిధులుగా ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ హాజరయ్యారు. జైపాల్ మాట్లాడుతూ యోగా, ధ్యానం అనేది ఎంతో గొప్ప అనుభూతి నీ, చక్కటి ఆరోగ్యం ను కలిపి ఉంచే ప్రక్రియ అని ఇలాంటి గొప్ప విషయాన్ని పురస్కరించుకొని శనివారం యోగా డే జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు యోగా చేస్తూ ధ్యానం చేస్తూ అందరూ మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి జైపాల్ మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ తో పాటు హాజరైన వారిని శాలువ లతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందరు, కవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు:మారబోయిన రవి యాదవ్.



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష:** తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని నిజం చేయడానికి పథకరచన చేసిన సిద్ధాంతకర్త, అమరజీవి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14 వ వర్ధంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ శనివారం రోజు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ మస్జిద్ బండ కార్యాలయ ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల తో అలంకరించి ఘన నివాళులు అర్పించారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతానికి పునాది వేసిన జయశంకర్ కృషిని స్మరించుకోవడం జయశంకర్ ఆదర్శాలు తెలంగాణ యువతకు మార్గదర్శకం అని నొక్కిచెప్పడం.తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస దాకా పోరాడిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ వారు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు గా ఉంటారని అన్నారు. ఆ మహనీయుడి 14 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, చర్య, గంగాధర్ గౌడ్, సుమన్, జమ్మయ్య, శ్రీకాంత్ యాదవ్, మల్లేష్, బస్వారాజ్, డాక్టర్ రవికుమార్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి ముదిరాజ్, నవీన్ గౌడ్, రాజు గౌడ్, మున్నా, శంకర్, శ్రీనివాస్, రామ దేవి, స్వరూప, శశికళ, ఆశ మారాజు, దివ్య, నిరూప, సునంద, శివాజీ, సురేష్ యాదవ్, మహేష్, ప్రవీణ్, రాకేష్ ,లడ్డు, శ్రీశైలం యాదవ్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కెయూ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మచిలీపట్నం, ఆకాంక్ష:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా కృష్ణా విశ్వవిద్యాలయం లో వందల మంది తో యోగా నిర్వహించారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యములో 300 వందల మంది తో యోగా చేసారు. ఉపకులపతి ఆచార్య కె రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఎన్ సీ సి విద్యార్థులు యోగా చేసారు.

# నిత్యానరకంగా మారిన హఫీజ్ పేట్ చందా నగర్ మంజీర పైప్ లైన్ రోడ్డువిస్తరణ పనులు

- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతూ భాజాపా ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర.
- ఊసరవెల్లి లాగా పార్టీలు మారుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే అరకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ వెంటనే రాజీనామా చేయాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష :** నిత్యం నరకయాతన పడుతూ వేలాది మంది వాహనదారులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలన్న చదువుకునే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా రోడ్ల పరిస్థితి బాగు లేక నిత్యం నరకం చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ నాయకత్వంలో ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ సమక్షంలో, డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన శనివారం హఫీజ్పేట్ మంజీరా రోడ్డు నుండి చందానగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా సమస్యలపై భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ, వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అధికారుల నిర్లక్ష్యం ,ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను భారతీయ జనతా పార్టీ భుజాలపై వేసుకొని సమస్యల పరిష్కార దిశగా ప్రజా పోరాటం చేస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తెలిపారు. వర్షాకాలం నెత్తిమీదికి వచ్చిన సమయంలో అధికారులు ఇప్పుడు మత్తు నిద్ర వదిలి ఎక్కడ రోడ్డు అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తూ రాక్షసానందం పొందుతున్నారు, తస్మా జాగ్రత్త ప్రజలను ఇబ్బంది పెడితే వదిలే ప్రసక్తే లేదని అధికారులను, ప్రజా ప్రతినిధులను హెచ్చరిస్తూ ,నిలిచిపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి రోడ్ల సమస్యలపై వినతి పత్రం రాసి జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ ,కో -కన్వీనర్, రాష్ట్ర జిల్లా డివిజన్ మాజీ- నూతన అధ్యక్షులు, మహిళా మోర్చా, యువ మోర్చా, వివిధ కాలనీ ఆదిత్య అపార్ట్మెంట్స్, వినాయక నగర్, ప్రకాష్ నగర్, ఏపీ ఎన్జీవో కాలనీ, సాయిరాం టవర్స్, వైశాలి నగర్, ఆల్విన్ కాలనీ ,మైత్రి నగర్ ,మదీనాగూడ , కల్కి హైట్స్ , ఆర్టీసీ కాలనీ, మై హోమ్ జెవెల్, ఇంజనీరింగ్ ఎంక్లేవ్, హుడా కాలనీ, గంగారం మొదలగు కాలనీవాసులు ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, ఆకాంక్ష :** ఈ నెల 25వ తేదీన రాష్ట్ర గవర్నర్ కృష్ణా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమమునకు విచ్చేయుచున్న సందర్భంగా శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఏపీ రాజ్ భవన్ ఏడీసీ (ఎయిడ్-డి-క్యాంప్) రామాంజ నేయులు, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, విశ్వవిద్యాలయం ఉపకులపతి కే రాంజీ ఇతర అధికారులతో కలసి విశ్వవిద్యాలయంలో పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన భోజనశాల (క్యాంటీన్) భవనాన్ని కూడా గవర్నర్ ఆ రోజు ప్రారంభించనున్న దృష్ట్యా సిద్ధమైన భవనాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భవనం ముందు తివాచీలను ఏర్పాటు చేసేందుకు గాను నేలను చదును చేయాలని, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి సుందరంగా తయారు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులతో గవర్నర్ గ్రూప్ ఫోటో వేదిక, రాష్ట్ర గవర్నర్ తో పాటు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు గ్రీన్ రూమ్ ల ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు సూచించారు. అదేవిధంగా స్నాతకోత్సవ కార్యక్రమం జరిగే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకడమిక్ బ్లాక్ భవనంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంను సందర్శించి అక్కడి ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరిపాలన భవనంలోని లిఫ్ట్ ఫిట్నెస్ ను ధ్రువీకరించి సర్టిఫికెట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అతిధులు విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు చేరుకునే రాకపోకల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమ నోడల్ అధికారి షేక్ షాహిద్ బాబు, బందరు ఆర్డిఓ కే స్వాతి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ , అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, నగరపాలక సంస్థ సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, తహసిల్దార్ మధుసూదన్ రావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రాష్ట్ర గవర్నర్ కృష్ణ జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** ఈనెల 25 వ తేదీన రాష్ట్ర గవర్నర్ కృష్ణ జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ అదే విద్యాసంస్థలో కృష్ణ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాంజీ తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు కృష్ణా విశ్వవిద్యాలయంలో జరగనున్న స్నాతకోత్సవాలకు కులపతి, రాష్ట్ర గవర్నర్ గౌరవ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేయనున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. గవర్నర్, మంత్రి విజయవాడ నుండి కృష్ణ విశ్వవిద్యాలయం వరకు ప్రయాణించే మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విశ్వవిద్యాలయం పరిసరాలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రముఖులు ప్రయాణించే మార్గంలో ఒకసారి పరిశీలించి రహదారిపై గుంతలు పూడ్చి ఎత్తుపల్లాలు లేకుండా సరిచేయాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం అగ్నిమాపక యంత్రంతోపాటు వాహనాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ రూమ్ బయో టాయిలెట్స్ తో సహా ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పరీక్షలు నిర్వహించేందుకు సంబంధిత ఆహార తనిఖీ అధికారి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ప్రథమ చికిత్స అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విశ్వవిద్యాలయంలో కార్యక్రమం జరుగు అకాడమిక్ బ్లాక్ భవనము, వేదికగా ఉన్న అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంను పరీక్షించి ధ్రువీకరించాలని, పిఏ సిస్టము ఎల్ఈడి స్క్రీన్లు సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చు వివిధ ప్రభుత్వ శాఖల వాహనాలను నిలుపుటకు అనువైన పార్కింగ్ ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. ఫుడ్ కోర్ట్ భవనాన్ని గవర్నర్ ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ మామిడి తోరణాలు, అరటి పిలకలు, పూలతో సుందరంగా అలంకరిం చాలన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రముఖులు పర్యటించే సమయంలో రహదారి మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తామన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉష, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, డిపిఓ జే అరుణ, డి ఈ ఓ పి వి జె రామారావు, ఉద్యాన అధికారి జే .జ్యోతి, పంచాయితీ రాజ్ ఎస్ ఈ రమణ రావు, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్, యన్ ఐ సి అధికారి ఫణీంద్ర, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, ఉయ్యూరు ఆర్డిఓ హేలా షారోన్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## ఆధ్యాత్మికత ద్వారా మనిషికి ప్రశాంతత



**పులివెందుల జూన్ 21 (ఆకాంక్ష ):** ఆధ్యాత్మికత ద్వారా మనిషికి ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పురపాలక సంఘం పరిధిలో ఉన్న బ్రాహ్మణపల్లిలో దేవర కోన హరిహర భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన భాగవత సప్తాహం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారన్నారు ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు, ముచికుందుడు తదితర భక్తుల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షశాస్త్రమే భాగవతం అని వివరించారు వ్యాస భగవానుడు మొట్టమొదట తన కుమారుడైన శుక మహర్షి కి భాగవతాన్ని వినిపించారని, తర్వాత శుక మహర్షి ఆధ్వర్యంలో అర్జునిని మనుమడైన పరీక్షిత్తు మహారాజు కలియుగ ఆరంభం లో గంగా నదీ తీరాన భాగవత సప్తాహం నిర్వహించి మోక్ష ప్రాప్తి పొందినట్లు పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని తులసి రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో భాగవతులు వెన్నపూస నారాయణ రెడ్డి, మూలి జయరామ్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, తేరా పుల్లా రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి ,ఆంజనేయులు, అంకి రెడ్డి, రామి రెడ్డి పాల్గొన్నారు.

# ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ఐడీఎఫ్ దళాలు దాడులు...

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం తొమ్మిదో రోజుకు చేరింది. టెహ్రాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రానికి నిలయమైన ఇస్ఫహాన్ నగరంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు జరిపినట్లు ఇరాన్ తాజాగా పేర్కొంది. అయితే, ఈ దాడిలో ఎలాంటి ప్రమాదకర వాయువులు లీక్ అవ్వలేదని తెలిపింది. అక్కడ అణ్వాయుధాల తయారీకి అవసరమయ్యే పరికరాలు, ప్రాజెక్టులు ఉన్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడులతో ఇస్ఫహాన్ నగరం పేలుళ్లతో దద్దరిల్లినట్లు తెలిపింది. మరోవైపు ఖొండాబ్ అణు పరిశోధనా రియాక్టర్



సమీపంలోని ప్రాంతంపై కూడా ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు పేర్కొంది. మరోవైపు టెహ్రాన్‌లోని డజనుకుపైగా సైనిక స్థావరాలపై గురువారం రాత్రి 60కి పైగా తమ ఫైటర్ జెట్లు దాడి చేశాయని, 120కిపైగా బాంబులను ప్రయోగించాయని ఇజ్రాయెల్ వైమానిక దళం శుక్రవారం వెల్లడించింది. క్షిపణి భాగాలను తయారుచేసే సైనిక పారిశ్రామిక ప్రదేశాలపైన, క్షిపణి ఇంజిన్ల కోసం ఉపయోగించే ముడి పదార్థాలను తయారు చేసే ప్రదేశాలపైన ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ వైమానిక దళం తెలిపింది. ఏళ్ల తరబడి వీటిని ఇరాన్ నిర్మించుకుందని, ఇరాన్ రక్షణ శాఖకు, అణు కార్యక్రమానికి ఈ పారిశ్రామిక కేంద్రం అత్యంత కీలకమని తెలిపింది. వీటితోపాటు ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పెంచేందు కోసం అధునాతన ఆయుధాల పరిశోధన, అభివృద్ధి కోసం ఉపయోగించే టెహ్రాన్‌లోని ఎస్‌పీఎన్‌డీ కేంద్ర కార్యాలయంపైన కూడా ఫైటర్ జెట్లు దాడి చేశాయని తెలిపింది. ఇజ్రాయెల్‌పై ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్న ఇరాన్‌లోని మూడు క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ వైమానిక దళం పేర్కొంది.

# పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు




ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) : డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు (జూన్ 20 నుండి 26 వరకు) మరియు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. యువత డ్రగ్స్‌కు (గంజాయి) దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల ఆరోగ్య సమస్యలతోపాటు జీవితమే నాశనం అవుతుందని హెచ్చరించారు. ఇకపోతే, యోగా మన ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో, మానసిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడికి గురిచేసే వృత్తిగా ఉన్న నేపథ్యంలో ప్రతీరోజూ యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని, దీర్ఘకాల జీవనాన్ని ఆస్వాదించవచ్చని వివరించారు. యువత తనకు నచ్చిన రంగంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, దాన్ని సాధించేందుకు కష్టపడాలని సూచించారు. అనంతరం పోలీసులు మరియు కార్యక్రమంలో పాల్గొన్న వారు "%ఖుఎ చీశీ ˉశీ ణతీబస్త్రం%" నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ ఉత్పత్తి, సరఫరా లేదా వినియోగం జరిగితే వెంటనే సమాచారాన్ని అందించాలని ఎస్సై రమేష ˉ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం తన మొబైల్ నెంబర్ 8712656514 లేదా నేషనల్ హెల్ప్‌లైన్ 1908కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ తో పాటు ఏఎస్ఐ లక్ష్మీరాజం వీరస్వామి, హెడ్ కానిస్టేబుళ్లు దేవేందర్, కిషన్, కానిస్టేబుళ్లు శంకర్, శివశంకర్, రవి, హరీష్, రామకృష్ణ, రాజేందర్, రాము, రజిత, ధనలక్ష్మి, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు త్వరలో బీఎండీ కవచం

హైదరాబాద్ : హైదరాబాద్‌కు శత్రు క్షిపణుల నుంచి రక్షణ కల్పించే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. 'ఖండాంతర క్షిపణి రక్షణ' (%దీవీణ%) వ్యవస్థను హైదరాబాద్‌కు కూడా విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఈ అంశంపై కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో డీఆర్‌డీవో, రక్షణ పరిశోధన సంస్థలు, ఆయుధ తయారీ కేంద్రాలు ఉన్నాయి. ప్రైవేటు డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు కూడా హైదరాబాద్ కేంద్రంగా మారుతోంది. ఢిల్లీ, ముంబైలకు ఇప్పటికే ఈ బీఎండీ వ్యవస్థ ఉంది. దక్షిణాదిలో బెంగళూరు, చెన్నైలకు కూడా విస్తరించే అవకాశం ఉంది. ఇది నగర రక్షణను మరింత బలోపేతం చేస్తుంది. హైదరాబాద్ నగరం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగ పరిశోధనలకు ఒక అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా తన వ్యూహాత్మక ప్రాముఖ్యతను చాటుకుంటోంది. పెరుగుతున్న ఈ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని.. శత్రుదేశాలు ప్రయోగించే ఖండాంతర క్షిపణుల నుంచి రక్షణ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా.. దేశ రక్షణలో అత్యంత కీలకమైన 'ఖండాంతర క్షిపణి రక్షణ' (బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ – %దీవీణ%) వ్యవస్థను హైదరాబాద్‌కు కూడా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది కేవలం దేశ భద్రతను పటిష్టం చేయడమే కాకుండా.. సాంకేతిక ఆవిష్కరణల రంగంలో హైదరాబాద్‌కు ఉన్న అగ్రస్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. హైదరాబాద్‌ను %దీవీణ% వ్యవస్థ కిందకు తీసుకురావాలనే ఆలోచన



వెనుక అనేక కారణాలు ఉన్నాయి. నగరం కేవలం ఐటీ కేంద్రంగానే కాకుండా, దేశ రక్షణ రంగానికి ఒక బలమైన పునాదిగా మారింది. ఇక్కడ డీఆర్‌డీవో (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) తో పాటు పలు కీలక రక్షణ రంగ పరిశోధన సంస్థలు, అధునాతన ఆయుధ వ్యవస్థల తయారీ కేంద్రాలు ఉన్నాయి. అంతేకాకుండా.. ప్రైవేట్ రంగంలోని అనేక డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు కూడా హైదరాబాద్ ఒక ముఖ్యమైన కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఈ రంగాల్లోని పరిశోధనలు, తయారీ యూనిట్లు హైదరాబాద్‌ను జాతీయ భద్రత దృష్ట్యా అత్యంత సున్నితమైన.. ముఖ్యమైన ప్రదేశంగా మార్చాయి. ఈ ప్రాధాన్యత దృష్ట్యానే %దీవీణ% రక్షణను హైదరాబాద్‌కు కూడా కల్పించాలని కేంద్రం యోచిస్తోంది. ముఖ్యంగా.. ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం మరింత గట్టి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. యుద్ధం సందర్భంగా హైదరాబాద్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ఒక క్షిపణిని ప్రయోగించిందని.. అయితే మన సైన్యం ఆ క్షిపణిని సమర్థవంతంగా కూల్చివేసిందని అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. ఇలాంటి సంఘటనలు హైదరాబాద్‌కు సమగ్ర క్షిపణి రక్షణ వ్యవస్థ ఎంత అవసరమో చెబుతున్నాయి. దేశ రాజకీయ, ఆర్థిక రాజధానులైన ఢిల్లీ, ముంబైలకు శత్రుదేశాల క్షిపణి దాడుల నుంచి పూర్తి రక్షణ కల్పించడమే లక్ష్యంగా %దీవీణ% వ్యవస్థను డీఆర్‌డీవో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. ఖండాంతర క్షిపణులు, ముఖ్యంగా పాకిస్థాన్ షహీన్ దీర్ఘశ్రేణి క్షిపణులను అడ్డుకోవడానికి ఈ వ్యవస్థకు రూపకల్పన చేశారు. భారతదేశం రక్షణ వ్యూహంలో కీలకమైన ఆయుధంగా మారిన %దీవీణ% తొలి దశ అమలుకు ఇప్పటికే సిద్ధంగా ఉంది. పాకిస్థాన్‌తో ఇటీవలి యుద్ధం నేపథ్యంలో.. %దీవీణ%ని కేవలం ఢిల్లీ, ముంబైలకే పరిమితం చేయకుండా, దక్షిణాదిలోని కీలక నగరాలకూ విస్తరించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. దక్షిణాదిలో హైదరాబాద్‌తోపాటు, బెంగళూరు కూడా పలు ప్రభుత్వ రక్షణ సంస్థలకు, వైమానిక రంగ పరిశోధన సంస్థలకు నిలయంగా ఉంది. మరోవైపు.. తమిళనాడు రాజధాని చెన్నై దేశ రక్షణ పరంగా వ్యూహాత్మక ప్రాంతం. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, చెన్నై మహానగరాలకూ %దీవీణ%ని విస్తరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ %దీవీణ% వ్యవస్థ హైదరాబాద్‌కూ విస్తరిస్తే.. నగర రక్షణ మరింత పటిష్ఠమవుతుందని రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు. ఇది హైదరాబాద్‌లోని ప్రజలకు, ఇక్కడ ఉన్న జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలకు అదనపు భద్రతను అందిస్తుంది. సాంకేతికంగా.. ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ వంటి నగరాల భద్రత దేశ స్థిరత్వానికి, వృద్ధికి అత్యవసరం. క్షిపణి దాడుల నుంచి పూర్తి రక్షణ కల్పించడం ద్వారా, ఈ నగరాలు ఎలాంటి ఆందోళన లేకుండా తమ వృద్ధి పథంలో ముందుకు సాగడానికి అవకాశం లభిస్తుంది. భారతదేశం తన రక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకుంటూ, దేశంలోని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రతను కల్పించడానికి కట్టుబడి ఉందని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి.



## తహసీల్దార్ కార్యాలయంలో అవమానానికి గురైన మహిళ...

### కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో బాధితురాలి వేదన




కౌటాల(ఆకాంక్ష న్యూస్) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. భూమి సమస్యపై న్యాయం కోరుతూ తిరుగుతున్న మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన మంగళ బాయి అనే భూ బాధితురాలు అధికారుల చేత అవమానానికి గురయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా తహసీల్దార్ ఆఫీస్, ఆర్డీఓ ఆఫీస్, కలెక్టర్ కార్యాలయం, ఐటిడిఏ ఉట్నూర్ పీవో కార్యాలయాల్లో తన భూమి సమస్యకు పరిష్కారం కోసం తిరుగుతున్నా ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మళ్లీ సందర్శించిన మంగళ బాయి, ఆర్టీఐ దరఖాస్తు ద్వారా న్యాయం కోరతానని చెప్పిన సమయంలో, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది అధికారులు ఆమెను హేళన చేస్తూ మాట్లాడినట్టు సమాచారం. మీరు మా కార్యాలయానికి రాకండి... మీ సమస్య మా పరిధిలోకి రాదు... దరఖాస్తు ఎక్కడ పెట్టారో అక్కడే వెళ్లండి..." అంటూ ఆమెను అవమానపరిచారని ఆమె వాపోయారు. అధికారుల ధోరణి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మంగళ బాయి, "నన్ను అవమానించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని, తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె కోరుతున్నారు. ఈ ఘటనపై బాధితురాలి వేదనను గమనించి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యతా యుతంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సమీపంలోని స్ఫూర్తి భవన్ లో శనివారం ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇరువురికి కళారత్న పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ ఫేట్ డి లా మ్యూజిక్ అని పిలువబడే ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారన్నారు. 1982లో ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ సాంస్కృతిక మంత్రి జాక్ లాంగ్ మొదటిసారిగా ఈ వేడుకలను నిర్వహించారన్నారు. అప్పటినుండి 108 దేశాలలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. దాసరి రామస్వామి, బొత్త భూమయ్యకు గోదావరి కళారత్న పురస్కారాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, పలు సంస్థల కళాకారులు రేణికుంట రాజమౌళి, మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, సోగాల వెంకటి, ఎల్వీ రావు, పి.చంద్రపాల్, అట్ల జగ్గయ్య, టి.అంజిబాబు, కొత్వాల్ రాజయ్య, జూల మోహన్, బీరుక లక్ష్మణ్, ధన్ సింగ్ తదితరులు పాల్గొనగా.. నాగుల శ్రీనివాస్, రాంబాబు, రాణి, పరమాత్మ, రామస్వామి, బీమాచారి, అంజలి, మాధవి, నూకల మొండి, ఎజ్జ రాజయ్య, రాజేశ్వరరావు గీతాలు ఆలపించారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్వశక్తి ఉత్పత్తుల ప్రదర్శన






గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :ఐవంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మెప్మా ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, వీధి వ్యాపారులచే స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. రామన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళలు జనపనారతో తయారు చేసిన హస్తకళా ఉత్పత్తులు, వృథా వస్త్రాలతో తయారైన మ్యాట్లు, ఇతర గృహోపయోగ వస్తువులను ప్రదర్శించారు. వీధి వ్యాపారులు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆరోగ్యకరమైన పలు రకాల స్ట్రీట్ ఫుడ్ ను ప్రదర్శించి విక్రయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25 స్వశక్తి మహిళా సంఘాలకు రూ.2.60 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాయక్, జమీల్, ఆర్ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు, సీనియర్ అకౌంటెంట్ రవి తేజ, మెప్మా టీఎంసీ రజనీ, సీఓలు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, ఆర్‌పీలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ తరహా కార్యక్రమాలు మరింత విస్తరించాలని నిర్వాహకులు తెలిపారు.

## జయశంకర్ సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారులు

ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆధ్యాత్మిక బీజం వేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–% "తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న జయశంకర్ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితంచేశారు. ఆయన ఆలోచనలు, ఉద్యమ తీరు ప్రపంచానికి తెలంగాణ గొంతును వినిపించాయి. సమైక్య రాష్ట్రంలో తెలంగాణపై జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చెప్పారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఈ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచాయి," అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ఉద్యమకారులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంలో చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. జయశంకర్ ఆశయాల బాటలోనే ముందుకు సాగాలని అన్ని ఉద్యమకారులూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి సురేష్ గౌడ్, పలకల నరసింహారెడ్డి, పలకల కరుణాకర్ రెడ్డి, పలుగువెల్లి రవీందర్ రెడ్డి, నూతి శంకర్, నూతి రమేష్, పల్లపు కొమురయ్య, జి. రాహుల్, జంగా అజయ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..



**ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ఓదెలలో హైస్కూల్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకి కృతజ్ఞత సూచకంగా విలువైన బహుమతిని అందజేశారు. స్కూల్‌కు అవసరమైన అంప్లిఫైర్, స్పీకర్, బాక్స్ మరియు మైక్ సెట్ కలిపి రూ.30,000 విలువగల సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ రమేష్, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు నాగపురి రాజు, మిట్టపల్లి శంకర్, బీరం మోహన్, నూతి శంకర్, శ్రీరాముల శ్రీనివాస్, ఆరుకల తిరుపతి, నాగరాజు, నూతి రమేష్, రవీందర్, రామకృష్ణ, ఆర్. శ్రీనివాస్, రామరాజు, రాజకుమారి, సునీత, కవిత, సుమలత, రమ్య, రూప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... "మాకు జీవితం లో బేస్ ఇచ్చిన పాఠశాలకు కృతజ్ఞతగా ఈ చిన్నటి సహాయం చేశాం. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పిస్తున్నాం" అని తెలిపారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు అధికారులు ఈ %స్త్రవర్‌బతీవ%ను అభినందించారు. సమిష్టిగా కలుసుకునే ఈ అవకాశాన్ని పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

## విమాన ప్రమాదం భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించండి



**న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** గత గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.



**ఆకాంక్ష :** మన జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ప్రమాద వశాత్తూ జరిగిన గాయానికి శస్త్ర చికిత్స నిర్వహించిన హైదరాబాద్ యశోద ఆసుపత్రిలోని డా.ఉదయ్ కృష్ణ మరియు వారి డాక్టర్ల బృందం ఈరోజు MLA గారిని పరీక్షించి పలు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించి డిశ్చార్జ్ చేసినారు డాక్టర్ల సూచనల మేరకు, ఇంకా కుట్లు మాననందుకు, ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున వచ్చే శుక్రవారం వరకు అత్యంత జాగ్రత్తగా ఉండవలసినదిగా కోరారు అందరూ సహకరించవలసినదిగా ప్రార్థన

## హైదరాబాద్ లోని కొంపల్లిలో సొలిసి ఐ కేర్ ఆసుపత్రిని మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**హైదరాబాద్ 21 జూన్ 2025** ఈరోజు శనివారం ఉదయం హైదరాబాద్ లో కొంపల్లిలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ రామాంజనేయులు గారికి చెందిన నూతన సొలిసి ఐ కేర్ ఆసుపత్రిని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గార్లతో కలిసి ప్రారంభించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు.ముందుగా ఆసుపత్రి యాజమాన్యం ఎమ్మెల్యే జీఎస్సార్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు గార్లకు స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల వ్యాన్లను అడ్డుకున్న ఊషన్నపల్లి గ్రామస్తులు

- విశ్వాసం, గౌరవానికి నిదర్శనంగా ప్రభుత్వ పాఠశాల...
- ప్రజల మద్దతుతో పాఠశాల దిశగా మారుతున్న ధోరణి....



**కాల్వశ్రీరాంపూర్(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి గ్రామంలో గ్రామస్థాయిలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని విద్యారంగానికి మద్దతుగా నిలిచిన ప్రజలు ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను అడ్డుకుంటూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. ఉదయం గ్రామానికి వచ్చిన ప్రైవేట్ పాఠశాలల వాహనాలను గ్రామస్థులు ఆంజనేయస్వామి ఆలయం వద్దే అడ్డుకున్నారు. వ్యాన్లు, బస్సుల్లో ఎక్కిన విద్యార్థులను దింపివేశారు. ఈ దృశ్యం చుట్టుపక్కల గ్రామాల్లో సైతం చర్చనీయాంశమైంది. గ్రామంలో ఉన్న ఉషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే విద్యార్థులందరిని చేర్చాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

### విశ్వాసం, గౌరవానికి నిదర్శనంగా ప్రభుత్వ పాఠశాల.

ఈ విషయమై సమాచారం అందుకున్న శ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని తల్లిదండ్రులతో మాట్లాడారు. "మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలి అంటే ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యను వదలకండి. ఊషన్నపల్లి పాఠశాల ఉపాధ్యాయులు కృషి వల్ల ఈ పాఠశాల 'బెస్ట్ స్కూల్' మరియు 'ఛాంపియన్ స్కూల్' అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకుంది," అని గుర్తు చేశారు. అయితే చట్టపరమైన హెచ్చరికలు పరిశీలనలో భాగంగా, సమీపంలోని పెగడపల్లి, శ్రీరాంపూర్ గ్రామాల నుండి వచ్చిన ప్రైవేట్ స్కూళ్ల వాహనాలను తనిఖీ చేసిన ఎంఈఓ, వాటికి సరైన అనుమతులేదన్న విషయం వెలుగులోకి తెచ్చారు. "పర్మిషన్ లేకుండా పిల్లల్ని తరలించడం అనేది సరికాదు. ఇలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తక్షణమే వ్యవస్థను సమర్థవంతంగా నడిపించండి లేకపోతే సంబంధిత పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తాం," అని హెచ్చరించారు.

### ప్రజల మద్దతుతో పాఠశాల దిశగా మారుతున్న ధోరణి....

ఈ ఘటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, స్థానిక యువత, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలన్న నూతన శ్రద్ధ గ్రామంలో విద్యపై అవగాహన పెరిగిందనడానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సంఘటన స్థానికంగా మాత్రమే కాక జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల అభిమానం, నమ్మకం పెరుగుతుందన్న సంకేతాన్ని ఇస్తోంది. విద్యలో సమాన అవకాశాలను అందించాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి ఊషన్నపల్లి గ్రామస్తుల ఈ చర్య ప్రేరణగా నిలుస్తోంది.

# పోలీస్, ఫైర్, 108, చైల్డ్.. అన్ని అత్యవసర సేవలకు ఒకటే నంబర్ 112..




**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే అత్యవసర నంబర్ 112ను అమలులోకి తెచ్చింది. ఇదివరకు ఉన్న పోలీస్ 100, ఫైర్ 101, మెడికల్ 108, చైల్డ్ 1098 వంటి అన్ని సేవలకు ఇకపై 112కు కాల్ చేయవచ్చు. జీపీఎస్ ద్వారా ప్రదేశాన్ని గుర్తించి.. అధికారులు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుంటారు. రెండు నెలల వరకు పాత నంబర్లకు కాల్ చేసినా 112కు అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఈ నంబర్‌పై అవగాహన కల్పించనుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా, అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్‌గా 'డయల్ 112' అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర డీజీపీ జితేందర్ అధికారికంగా ప్రకటించారు. ఇదివరకు పోలీస్ (100), అగ్నిమాపక (101), వైద్య సహాయం (108), మరియు పిల్లల భద్రత (1098) వంటి వేర్వేరు సేవలకు భిన్నమైన సంఖ్యలు ఉండేవి. ఇకపై.. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా.. ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. ఈ వ్యవస్థ ప్రజలకు సహాయాన్ని చేరువ చేయడమే కాకుండా.. అత్యవసర సమయాల్లో వేగవంతమైన రెస్పాన్స్‌ను అందిస్తుంది. ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. 'డయల్ 112' వ్యవస్థ.. అమెరికాలో 911, యూరప్ దేశాల్లోని అత్యవసర సంఖ్యల స్ఫూర్తితో రూపొందించబడింది. ఇది కేవలం ఒక ఫోన్ నంబర్ మాత్రమే కాదు, అత్యవసర కాల్స్‌ను ఒకే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసే సమగ్ర సాంకేతిక వేదిక. ఈ వ్యవస్థలో %ఱూా% (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరైనా 112కు ఫోన్ చేసిన వెంటనే, వారి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించి.. సమీపంలో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను తక్షణమే సంఘటన స్థలానికి పంపేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఇదివరకు ఉన్న డయల్ 100 ద్వారా పట్టణ ప్రాంతాల్లో సగటున 10 నిమిషాల్లో చేరుకుంటుండగా.. 112తో ఈ సమయాన్ని 8 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పు ప్రజలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. అత్యవసర సమయంలో వివిధ నంబర్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా.. ఒకే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా ' %ఊఝశ్రీ% 112 ' ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద, మరియు ప్రజా సమూహాలు ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా.. పోలీసు అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఈ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారు నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోగలరు. ప్రస్తుతానికి.. పాత నంబర్లకు (ఉదాహరణకు 100) కాల్స్ చేసిన.. '112'కు అనుసంధానం చేయబడతాయి. ఇది ప్రజలు కొత్త వ్యవస్థకు అలవాటు పడటానికి తగిన సమయాన్ని అందిస్తుంది. విపత్తు నిర్వహణ, నేర నియంత్రణలో ఇది ఒక బలమైన సాధనంగా నిలుస్తుంది. భవిష్యత్తులో.. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించి, అత్యాధునిక సాంకేతికతలను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.

**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ ప్రభుత్వం డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా 4,021 మంది డయాలసిస్ బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్ మంజూరు చేసింది. పంచాయతీరాజ్ మంత్రి సీతక్క చొరవతో లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. హెచ్‌ఐవీ బాధితులకు కూడా పింఛన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ చర్యలు తెలియజేస్తున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మరోసారి నిరూపించుకుంది. దీర్ఘకాలిక మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో జీవనం సాగిస్తూ.. డయాలసిస్ చికిత్స తీసుకుంటున్న అనేకమంది బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు విప్లవాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీనిలో భాగంగా.. కొత్తగా 4,021 మంది డయాలసిస్ బాధితులకు ప్రతినెలా రూ.2,016 చొప్పున పెన్షన్ మంజూరు చేసింది. గత పాలనలో 4011 మంది డయాలసిస్ పేషెంట్లు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య పెరిగింది. డయాలసిస్ చికిత్స అనేది మూత్రపిండాలు పనిచేయని వారికి



తప్పనిసరి. ఈ చికిత్స రోగులకు కేవలం శారీరక క్షీణతనే కాదు.. మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని మోపుతుంది. వారం వారం ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి వల్ల ఈ బాధితులు సాధారణ పనులు చేయలేకపోతారు. దీంతో వారి కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి పెరిగి.. నిత్యజీవనం దుర్భరంగా మారుతుంది. ఈ క్లిష్ట పరిస్థితులను గుర్తించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం.. వారి కష్టాలను తొలగించి.. కొంతమేర ఆర్థిక ఉపశమనాన్ని కల్పిస్తోంది. దీనివల్ల వారు పోషకాహారం, రవాణా ఖర్చులు, ఇతర అవసరాలకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ నూతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తయింది. ప్రజా పాలన నినాదానికి అనుగుణంగా.. అత్యంత అవసరమైన వారికి చేదోడు వాదోడుగా నిలబడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని వేగవంతం చేసింది. డయాలసిస్ బాధితులతో పాటు.. హెచ్‌ఐవీతో జీవిస్తున్న వారికి కూడా త్వరలో పింఛన్లు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పటికే సుమారు 13,000 మంది హెచ్‌ఐవీ బాధితులు ఈ సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరికి కూడా సాధ్యమైనంత త్వరగా ఆసరా అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను విస్తరించేందుకు, నూతన పెన్షనర్లను గుర్తించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖ అనుమతుల కోసం వేచి చూస్తోంది. ఈ అనుమతులు రాగానే.. మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందే అవకాశముంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పింఛన్ల పంపిణీ కోసం ప్రతినెలా రూ.993 కోట్లు ఖర్చు చేస్తోంది. నూతన లబ్ధిదారుల చేరికతో ఈ వ్యయం మరింత పెరుగుతుంది. ఈ అదనపు ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉంది. ఇది ప్రజల శ్రేయస్సు పట్ల దాని నిబద్ధతను తెలియజేస్తుంది.



# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ పగడాల కాళీ ప్రసాద్ రావు

**యోగా అంటే .. వ్యాయామం మాత్రమే కాదు ఇది ఐక్యత, సామరస్యాన్ని చాటి చెప్పే నిత్య సాధన.**




**ఆకాంక్ష :** ఈరోజు పరకాల నియోజకవర్గం పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొని అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొని అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ %మీూా ఐతీ%. పగడాల కాళీ ప్రసాద్ రావు అనంతరం కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం . 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది మరియు శరీరం మరియు మనస్సు కలయికకు ప్రతీకగా చేరడం లేదా ఏకం చేయడం అని, నేడు ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆచరించబడుతోంది మరియు జనాదరణ పొందుతూనే ఉందని, దాని సార్వత్రిక విజ్ఞప్తిని గుర్తించి, 11 డిసెంబర్ 2014న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని, యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యమని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థాపించే ముసాయిదా తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది

# బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు వీటిని పూర్తి చేయండి




**ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్ చేపట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణలో చెలరేగిన జల వివాదంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కొత్త ప్రాజెక్టుల కన్నా ముందు పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా, వంశధార ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయకుండా, ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆయన కోరారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న జల వివాదంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల వంటి నూతన ప్రాజెక్టుల కంటే ముందు.. హంద్రీనీవా, వంశధార వంటి దీర్ఘకాలంగా అసంపూర్తిగా ఉన్న నీటిపారుదల పథకాలను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో నారాయణ మాట్లాడుతూ.. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు కలిసి కూర్చుని సామరస్యపూర్వక పరిష్కారాన్ని కనుగొనాలని సూచించారు. ఇది కేవలం ప్రస్తుత వివాదాన్ని పరిష్కరించడమే కాకుండా.. రాష్ట్రాల మధ్య సుస్థిరమైన సహకారానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా, వంశధార ప్రాజెక్టులు, వాటి అనుబంధ కాలువల వ్యవస్థలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడంలో.. తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అత్యంత కీలకమైనవి. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం రాయలసీమలోని కరువు పీడిత జిల్లాలైన అనంతపురం, చిత్తూరు, కడప, మరియు కర్నూలుకు జలాలను అందించే లక్ష్యంతో రూపొందించబడింది. అదేవిధంగా.. వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం, విజయనగరం వంటి ఉత్తరాంధ్ర జిల్లాలకు జీవనాడిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు గణనీయమైన ఊతం లభిస్తుందని నారాయణ చెప్పారు. ఈ కీలక పథకాల పూర్తికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల జల వివాదాలకు కొంతమేర ఆస్కారం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బనకచర్ల అంశం గత కొద్ది రోజులుగా మీడియాలో ప్రముఖంగా వస్తున్న నేపథ్యంలో నారాయణ స్పందించారు. అభ్యంతరాలు లేకుండా ప్రాజెక్టులను నిర్మించుకుంటేనే మంచిదని, ఇందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను తాను స్వాగతిస్తున్నానని ఆయన తెలిపారు. సాగునీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరించుకుంటామని రేవంత్‌రెడ్డి అనడం శుభపరిణామమేనన్నారు. నదీ జలాల పంపిణీ, ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలని నారాయణ సూచించారు. ఈ విషయంలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని నారాయణ విమర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు ప్రత్యేక రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ, ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలు శత్రువులు కాదని, శాంతియుతంగా, సామరస్యంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. "ఎవరికీ నష్టం లేని పద్ధతిలో నీటిపారుదల ప్రాజెక్టుల సమస్యలు పరిష్కరించుకుంటే మంచిది" అని ఆయన హితవు పలికారు. ఇది కేవలం ప్రస్తుత వివాదాన్ని పరిష్కరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు జల వివాదాలు వారసత్వంగా మిగలకుండా చూడాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. తెలుగు రాష్ట్రాల ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వాలు పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

# ఆ ఇళ్ల జోలికి వెళ్లం.. శుభవార్త చెప్పిన హైడ్రా కమిషనర్..



**ఆకాంక్ష :** హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్, సొంతింటి కల సాకారంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని అన్నారు. రుణాలిచ్చే ముందు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని ఆయన సూచించారు. హైడ్రా కేవలం కూల్చివేతలకే కాదు, పర్యావరణ హితమైన నగర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అక్రమ కట్టడాలను తొలగిస్తామని, సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తుందని ఆయన చెప్పారు. చెరువులను పునరుద్ధరించి, వరద ముప్పు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమన్నారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. పతి ఒక్కరి జీవితంలోనూ సొంతింటి కల ఒక అపురూపమైన ఆకాంక్ష. ఈ కలను సాకారం చేయడంలో ఆర్థిక సంస్థలైన బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమైనదని HYDRA (హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీడెవలప్‌మెంట్ అథారిటీ) కమిషనర్ రంగనాథ్ ఉద్ఘాటించారు. ఇల్లు కొనేందుకు రుణాలను మంజూరు చేసే ముందు.. ఆయా ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను, చట్టబద్ధతను సమగ్రంగా పరిశీలించుకోవాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. ఇది కేవలం ఆర్థిక సంస్థల భద్రతకే కాకుండా.. కొనుగోలుదారుల విశ్వాసాన్ని నిలబెట్టడానికి, ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా చూడటానికి ఉపయోగపడుతుంది. ఇనిస్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్, రిజిస్టర్డ్ వాల్యూయర్స్ ఫౌండేషన్, %ఝాఎ% హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో "ట్రాన్స్‌ఫార్మేటివ్ ఎరాలో వాల్యుయేషన్" అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ వేదికపై ఆయన హైడ్రా ఏర్పాటు.. దాని లక్ష్యాలు, నగర అభివృద్ధిలో బ్యాంకర్ల బాధ్యతలను వివరంగా వివరించారు. హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను కూల్చివేసే సంస్థ మాత్రమే కాదని, పర్యావరణ హితమైన, సుస్థిర నగరాభివృద్ధికి దోహదపడే ఒక ముఖ్యమైన సంస్థగా రూపుదిద్దుకుందని రంగనాథ్ అన్నారు. గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. ఆ తేదీకి ముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు.. అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లమని స్పష్టం చేశారు. అయితే.. హైడ్రా ఏర్పాటు అయిన తర్వాత ఏదైనా అక్రమ కట్టడాలు వస్తే వాటిని ఏమాత్రం ఉపేక్షించకుండా తొలగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా అపారమైన బాధ్యత వహించాలని సూచించారు. "సర్వే నంబరు ఒకటి చూపించి, వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల బ్యాంకర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి," అని ఆయన హెచ్చరించారు. కేవలం సంబంధిత పత్రాలను పరిశీలించామనుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాల్సిన బాధ్యత రుణాలు ఇచ్చిన సంస్థలపైన ఉందని అన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధారించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూా×%) ఎంత ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమని, టెక్నాలజీ మానవ పరిశీలనకు ప్రత్యామ్నాయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ అనేది ఒక సాధనం మాత్రమేనని, తుది నిర్ణయం తీసుకునే అధికారం మానవుడిదేనని అన్నారు. హైదరాబాద్‌ను వరద ముప్పు లేని నగరంగా తీర్చిదిద్దాలనేది హైడ్రా కీలక లక్ష్యమని అన్నారు. ఈ క్రమంలోనే గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వాటిని పూర్తిస్థాయిలో పరిరక్షించాలని హైడ్రా ప్రయత్నిస్తోంది. చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి, పార్కులన్నీ పచ్చగా మారినప్పుడే పర్యావరణ సమతుల్యతను సాధించగలమన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలతో ప్రతి ఒక్కరికీ చెరువు, నాలా హద్దులు స్పష్టంగా తెలిశాయని, ఇప్పుడు ఇల్లు కొనాలనుకునేవారు చెరువు ఎఫ్.టి.ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిని స్వయంగా పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఏ), సర్వే ఆఫ్ ఇండియా, గ్రామ, రెవెన్యూ రికార్డుల ఆధారంగా చెరువుల హద్దులను పూర్తి స్థాయిలో నిర్ధారించి, ఆ సమాచారం ప్రజలకు చిటికెలో తెలిసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఈ ప్రక్రియను నాలుగైదు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ సదస్సులో బ్యాంకర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు, వాల్యుయేషన్ రంగ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలను హైడ్రా కమిషనర్ నివృత్తి చేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం




**ఆకాంక్ష :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆర్డిఓ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో కలిసి యోగా చేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గత కొద్ది రోజులుగా యోగా చేయడం ప్రారంభించామని యోగా చేస్తున్నప్పటి నుండి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక యోగ గురువు రాజేశ్వరరావు తో పాటు యోగా టీచర్ తాళ్లపల్లి అమూల్య స్థానిక మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సుష్మ స్థానిక సీఐ క్రాంతి కుమార్ ఎస్సై రమేష్ బాబు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హుజురాబాడ్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య



**ఆకాంక్ష :** ప్రభుత్వ అసమర్థత విదానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్టు చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు . శనివారం అయన మాట్లడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించే గొంతుక పాడి కౌశిక్ రెడ్డి గారికి హైదారాబాద్ ఎయిర్పోర్ట్ లో అక్రమ అరెస్టు చెయ్యడని వారు తిప్రంగా ఖండించారు ..ఎమ్మెల్యే గారికి మరియు మా బిఆర్ఎస్ పార్టి నాయకులకు కేసులు కొత్తకాదని ప్రబుత్వన్ని హెచ్చరించారు ...బేషరతుగా కౌశిక్ రెడ్డి గారికి విడుదల చేయాలని డిమండ్ చేశారు ..లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనకార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ....

# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు




**శాయంపేట జనం కోసం జర్నలిజం జూన్ 21** యోగా అంటే .. వ్యాయామం మాత్రమే కాదు ఇది ఐక్యత, సామరస్యాన్ని చాటి చెప్పే నిత్య సాధన ఈరోజు శాయంపేట మహాత్మ జ్యోతిబా పూలే స్కూల్లో ప్రిన్సిపల్ రేవతి ఆధ్వర్యంలో 8,000 మంది స్టూడెంట్స్ తో సాధన చేయడం జరిగింది అనంతరం ప్రిన్సిపల్ రేవతి మాట్లాడుతు యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం . 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది మరియు శరీరం మరియు మనస్సు కలయికకు ప్రతీకగా చేరడం లేదా ఏకం చేయడం అని, నేడు ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆచరించబడుతోంది మరియు జనాదరణ పొందుతూనే ఉందని, దాని సార్వత్రిక విజ్ఞప్తిని గుర్తించి, 11 డిసెంబర్ 2014న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని, యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవతి తో పాటు ఉపాధ్యాయులు స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నరసయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు



**ఆకాంక్ష :** పరకాల నియోజకవర్గం గీసుకొండ మండల్ ఎల్కుర్తి గ్రామానికి చెందిన బోయిని నరసయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ %మీూా ఐతీ%. పగడాల కాళీ ప్రసాద్ రావు గారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చొక్కాం శ్రీనివాస్ సంగెం మండల అధ్యక్షుల ఉపాధ్యక్షురాలు గట్ల రాణి బూత్ అధ్యక్షుడు గాదం శ్యామ్ మండల సీనియర్ నాయకుడు కత్తి వెంకన్న మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్ఆరేపల్లి బూత్ అధ్యక్షుడు తుమ్మనపల్లి వంశీ తిప్పార ప్రశాంత్ తిప్పారపు అజయ్ పేరు వాళ్ళ వినయ్ బుసారి తిరుపతి మోటం విజయ్ ఏం బాడీ రాజశేఖర్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి శంకర్రావు మండల కోశాధికారి కొత్ర తిరుపతిరెడ్డి గట్ల బిక్షపతి నల్లబెల్లి గ్రామం భూత అధ్యక్షులు నేరేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహడ్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడి



**బూర్గంపాడు:** బూర్గంపహడ్ తహసిల్దార్ కార్యాలయంలో అవినీతిపై ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ అయిన సిహెచ్. నవక్రాంత్ ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుల సమాచారం మేరకు, రేషన్ కార్డ్ అప్లోడ్ చేసి ప్రాసెస్ చేయడానికి రూ. 4,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితులు దీనిపై ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో, అధికారుల తక్షణ స్పందనతో పక్కా వ్యూహం ప్రకారం తనిఖీ చేపట్టారు. ఈరోజు నవక్రాంత్ బాధితుల నుండి రూ. 2,500 లంచం తీసుకుంటుండగా, ఏసీబీ డిఎస్పి వై. రమేష్ ఆధ్వర్యంలో జరిపిన దాడిలో నేరానికి పాల్పడుతూ పట్టుబడ్డారు. అనంతరం నవక్రాంత్‌ను అదుపులోకి తీసుకొని మరింత విచారణ ప్రారంభించారు.